# A పెద్దలకు మాత్రమే

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
మొదటి పేజీ
చదువుతున్నారు

**చిన్నవాళ్లు చదవ కూడదని మీకు అనిపిస్తే ఇక్కడే చదివేసి ఈ నాలుగు పేజీలు మాగ్‌జైన్ నుంచి వేరు చేసి భద్రంగా వుంచుకోండి. పాఠకుల కోరికపై వారానికో సెంటర్ సెన్సేషన్ అందించాలని నిర్ణయించుకున్నాము. పాఠకుల అభిరుచులకు అనుగుణంగా పెద్దలకు మాత్రమే ప్రత్యేకంగా రాయించి ప్రచురించే కథలు ఇవి.**

### హరికిషన్

# అనుభవకాలం

**సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ 'సెంటర్ సెన్సేషన్'. ఈ కథ నాలుగు పేజీలు కలిపి లాగితే చక్కా వూడి వచ్చేస్తాయి. వాటిని సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైలు చేసుకోవచ్చు.**

ఒకరోజున వాడు సినిమాకు వెళ్ళి వస్తుంటే నడిరోడ్డుమీద ఓ గులాబిరంగు లేడీస్ కర్చీఫ్ కనిపించింది. శానిటరీ నేప్‌కిన్ కాదని నిర్ధారణ చేసుకుని భారత పురావస్తు పరిశోధనా శాఖ మనస్తత్వం కలవాడు కావడంతో మినరల్ వాటర్ డిపార్టుమెంట్‌లో కొంతమంది స్నేహితులు ఉండడంతో వాడి ఇన్వెస్టిగేటివ్ మెంటాలిటీ కొంచం పదునెక్కింది.

ఆ గులాబీ రంగు కర్చీఫ్ తీసుకుని పోలీసుల మాతృభాషలో ఆలోచించి కోర్టు భాషని పుణికి పుచ్చుకుని మర్యాద వారోత్సవు పరిభాషలో వచ్చేపోయే ఆడవాళ్లని పలకరించి మేడమ్ ఈ కర్చీఫ్‌మీదా, సిస్టర్ ఈ జేబురుమాలు నీదా, పిన్నిగారూ ఈ దస్తీ తమరిదేనా అంటూ ఓ పదిమందిని అడిగి వారి ముభావపు మెంటాలిటీకీ, చిరునవ్వు యాటిట్యూడ్‌కీ కొంచెం ఇన్‌సల్ట్ ఫీలయి ఇక ఎవరినీ కన్‌సల్ట్ చేయకుండా ఆ చేతి రుమాలుని జేబులో పెట్టేసుకుని రూంకి వెళ్లిపోయాడు.

నాలుగు అంచుల్నీ పరిశీలించాడు.

ఒక అంచున — శృం
రెండో అంచున—ర
మూడో అంచున—ము
నాలుగో అంచున— మొహ

ఈ సాంకేతిక శృంగార పదజాల విన్యాసానికి పారిభాషిక పదకోశంలో ఏ అర్థాలూ కనపడలేదు. కాని మరోసారి పరిశీలించాక ఆ చేతి రుమాలు ఆఖరుకు టీనేజి దాటి మూడేళ్ళయిన ఓ యువతి తాలూకు స్వీట్ కర్చీఫ్‌గా నిర్ణయించాడు. కొంతా దర్శనం కాకుండానే వయస్సెంతో తెల్సుకోగల నేర్పరి వికాస్.

అదే సమయంలో వాడి రూంకి నేను వెళ్ళాను నాకు ఓ వంద రూపాయలు అప్పు కావాల్సి. ఈ లేడీస్ కర్చీఫ్ తాలూకు పీఠికను పీట ముడిని విప్పినట్లు చెప్పేడు.

"ఇరవై రెండేళ్ల పి.పి తాలూకు జేబుగుడ్డ అని ఎట్లా చెప్పగలవ్" అన్నాను.

ఈ మాటకు వాడు నవ్వుని ఆపుకోలేక కిందపడి పది నిముషాలు దొర్లేడు. నాకూ అర్థంకాక నేను దొర్లకుండా నవ్వుతూ ఈజీ చైర్లో అనీజీగా కూర్చున్నాను.

"ఒరేయ్ ధనంజయ్ పిపి అంటే పడుచుపిల్ల అని నాకూ తెలుసు. అసలు ఇటువంటి సెక్సే లేక ప్రబంధ పదగుంభన పాడి, తడి మాటలమీద కాపీ రైట్ హక్కులు నావి. ఆడపిల్లలకు జేబులు ఉండవు కనుక దాన్ని జేబుగుడ్డ అనటం సరయిన మాట కాదు. నడుం పక్కన నాజూకుగా దోపుకొంటారు. అంచేత దాని పేరు రొంటి కర్చీఫ్ లేక నడుం కర్చీఫ్ అనాలి"

"సరే ఇంతకీ నీ ఇన్ వెస్టిగేషన్ రిజల్ట్" కృత్రిమ మార్కు ముఖంలో చూసేను.

వాడూ లేచి కూర్చుని కాన్ఫిడెన్షియల్ సీల్డు కవరు చేతిలో ఉన్నంత పోజు పెట్టి "అమ్మాయి స్వీట్ నాటీ స్లిమ్ గరల్ కారణం 'సె' అనే అక్షరం అంచున లిప్‌స్టిక్ గుర్తు కనిపించి కనుపించకుండా ఉన్నది చూడు"

కర్చీఫ్ చూపించాడు చూసేను. "అంచేత ఆ ఆధారాలు స్వీటెస్టు ఆఫ్‌ది స్వీట్ ఆఫ్ ది లేటెస్ట్ కిస్" అన్నాడు. నేను వచ్చిన పని చెప్పేను. ఈ కర్చీఫ్‌కి వినమ్రుడునై నమస్కరించాను.

"రేపు సాయంత్రానికల్లా ఆ నడుం సుందరి అంగాంగ అడ్రసూ నీకు తెలిసిపోవుగాక" అని ఆశీర్వదించాను. అప్పిచ్చువాడు ఆడ కర్చీఫ్ విభుడు అని స్తోత్రం చేసాను. వంద రూపాయలూ అప్పుగాకాక మెప్పుగా నా జేబులో ఉంచాడు.

మర్నాడు సాయంత్రం అదే రోడ్డుమీద అక్కడే నిల్చుని ఆ కర్చీఫ్ సుందరిని ఇట్టే తెల్సుకుని మానసిక ప్రణయాంకంమీద ఆశీనురాల్ని చేసేడు. అయినా మగతనపు పోకడతో, "ఈ కర్చీఫ్ మీదన్నారు, ఏదయినా ప్రూఫ్" అని అడిగాడు. 'వంద కర్చీఫ్‌లు వాడినమ్మకు వాయిల్ ఓణీ ఒక లెక్కా' అన్నట్లు ఆ సుందరి మందస్మిత వదనంతో—

"మీరు నిన్నటినుంచీ ఈ కర్చీఫ్ పుచ్చుకొని ఇక్కడే ఉన్నారనుకుంటాను. ఈ కర్చీఫ్ నాది. నిన్ననే అడిగాననుకోండి ప్రూఫ్ చెయ్యమని ఇంటరాగేట్ చేస్తే, నా పని గోవింద.

# సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు

అంచేత మిమ్మల్ని ఆ కర్చీఫ్‌ని దక్కించుకోడానికి దాని జత కర్చీఫ్ తెచ్చాను" అని మరో కర్చీఫ్ ఇచ్చింది.

అమ్మాయి ముఖకవళికల్ని, ఆ కర్చీఫ్ అంచుల్ని చూసేడు. శృం, ర, ము, మొహ అనే అక్షరాలున్నాయి.

"అబ్బ ఈ రెండూ కవల కర్చీఫుల్లా ఉన్నయ్యి. మీకు అభ్యంతరం లేకపోతే కలం స్నేహంలా, కాలవ్ందాటని కథలా కొసమెరుపు స్టోరీలా నేను ఈ కర్చీఫ్‌తో సాన్నిహిత్యాన్ని పెంచుకొంటాను"

కనుకొలుకులతోనే కంకరెప్స్ ఇచ్చిందా సుందరి. వికాస్ బుర్ర పాదరసంలా పాకిపోయింది.

ఆటో పిలిచి ఎటో చూస్తున్న సుందరిని 'ఇటు తిరిగి ఆటో ఎక్కండి' అన్నాడు.


అమ్మాయి కూడా చూపులతోనే 'నో అబ్జక్షన్' సర్టిఫికెట్ ఇచ్చింది. సెమీ ఫైనల్స్‌కు చేరినంత సంతోషంతో మిక్స్‌డ్ డబుల్స్ ఫీలింగ్స్‌తో ఆటో ఎక్కి అమ్మాయి పక్కన కూర్చున్నాడు.

మరో పావుగంటలో ఆటో అమ్మాయి ఇంటిముందు ఆగడం, ఆటో అతనికి మీటరున్నర చార్జీ ఇచ్చి ఇంట్లోకి వెళ్లడం పది హేను సెకన్లలో జరిగింది.

కాఫీ ఫార్మాలిటీస్ అయ్యాక రొటీన్ కబుర్లలో పడ్డారు.

"కర్చీఫ్ అంచులమీద అక్షరాలు...." అన్నాడు వికాస్.

"నా పేరు మాలిక. కొందరికి జపమాలిక, నా వయస్సు 22, డిగ్రీ ఫెయిల్. డీసెంట్ లైఫ్, డిగ్నిటీ ఆఫ్



**సెంటర్ సెన్సేషన్**

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ, మూడవ పేజీ చదువుతున్నారు

లేబర్ నా హాబీ, కిస్సునీ, కిక్కునీ స్పోర్టివ్‌గా తీసుకునే వాళ్ళంటే నాకు చాలా ఇష్టం''

''అక్షరాల అర్థం''

''కర్సీవ్ కార్నర్‌లో కాన్ఫిడెన్స్‌తో అక్షరాలు కూర్చడం నా.మరొక హాబీ. లవ్‌లీగా మాట్లాడే స్వభావం.''

''అక్షరాల అర్థం చెప్పనే లేదు''

నవ్వింది. నవ్వక తప్పలేదు.

''అక్షర స్వీకారం కోసం తహతహలాడే ఓ అక్షర విక్రమార్కా ఆరాటపడకు. అసలు బ్రతుక్కే ఓ చక్కని అంతమైన అర్థం ఉండాలి''

''అవునవును''

''వయసుతో కోరిక ఉండటం ప్రకృతి ధర్మం. ప్రకృతి సంస్థాపనార్థం స్త్రీయే, స్త్రీయే అన్నారు పెద్దలు.

అట్లాగే కోరికకొక తృప్తి వుండాలి. ఆ తృప్తికొక మార్గం ఉండాలి. మార్గాన్ని వెతుక్కోటానికి తెలివి తేటలు ఉండాలి.

ఆ తెలివి శౌక్యం ఉన్నప్పుడే రాణిస్తుంది.''

చూస్తూ కూర్చున్నాడు, తన కన్నా రెండు సెకన్లు ఎక్కువే మాసిందనుకున్నాడు.

''అయితే చెప్పర్సుమాట''

కిసుక్కున నవ్వి అలవోకగా వళ్ళు విరుచుకుని సగం సగం .... సవరించుకుని బెడ్‌రూంలోకి వెళ్ళి బ్రైటర్‌గా అలంకరించుకుని బ్రెస్ట్ ఆఫ్ ది లక్‌గా ఆలోచిస్తూ వచ్చి కూర్చున్నది.

''అయితే చెప్తాను, లేకపోతే చెప్పను రూలన్నాక రుమాలుకునా రూలే, మురిపానికయినా రూలే మన ఈ సాంగత్యాన్ని గురించి ఓ స్వీట్ డైరీ రాయండి. సెమీ ఫైనల్స్‌కు ఆహ్వానిస్తాను. ఆ మాటకు అర్థం తెలీలేదు.

*6–00* పి.ఎమ్.– ఇంటినుంచీ రోడ్డుమీదికి

*6.15* పి.ఎమ్.– మాలికతో పరిచయం

*6.20* నుంచీ *6.35* వరకూ– మాలిక ఇంటికి ప్రయాణం

*6.35* నుంచీ *7.35* వరకూ– పరస్పర అవగాహన

*7.35* నుంచీ *8.00* వరకూ కొన్ని సంఘటనల్ని గురించి చర్చ

*8.00* నుంచీ *8.30* వరకూ– మాలిక ఇంట్లో డిన్నర్

*8.30* నుంచీ *9.00* వరకూ మనస్సాక్షి సంతకాలతో అభిప్రాయాల మార్పిడి.

*9.00* నుంచీ *10.00* మానసిక, శారీరక భావోద్రేకపు ప్రకంపన.

''దటీజ్ మాలిక, సెమీ ఫైనల్స్‌నుంచీ ఫైనల్స్‌లోకి. ఎంటర్ ది హెడ్ క్వార్టర్స్'' అన్నాడు తనే అమిత హుషార్‌గా.

సుగంధ పరిమళ ద్రవ్యాలు, సెంటు ఘుమ ఘుమలు, మల్లెల సౌరభం.

''మాలికా, సర్వం, సర్వస్వం, అణువణువూ విపులంగా, కళాత్మకంగా, రసాత్మకంగా మృదు మధుర భావాలతో నీ సర్వస్వం నాకు, నా సర్వస్వం నీకూ ధారపోసుకున్నాం. ధారాదత్తం చేసుకున్నాం, ఇప్పుడయినా ఆ అక్షరాల గూఢార్థం.

బరిలో నుంచీ బయటపడి బట్టలు చుట్ట బెట్టుకొని అతని గుండెలమీద *30* పాయింట్లకూ న్యాయం చేయించుకుంటూ చెప్పింది. *20* పాయింట్లనూ తన చేతులతో పాదివి పుచ్చుకున్నాడు.

శృం– శృంగారంలో

ర– రసికత్వంలో

ము– మునిగితేల్చాలి

మొహ– మొహమాటపడక.

''ఫెంటాస్టిక్ అని మరో రౌండ్ పూర్తిచేసి తన ప్రణయ భావాన్ని వివరంగా చెప్పేదు వికసించిన అనుభవాను రాగంతో వికాస్.

*20* ప్లస్ *30* ప్లస్ *50*– *100* పాయింట్లు

చెక్కుటద్దాలు – *20* పాయింట్లు

నారీ స్తనభర నాభీ దేశం —*30* పాయింట్లు

స్కిన్నీ హెవెన్ – ? ? ?

నవ్వు మోతాదు ఎక్కువై అతని భావాల్ని పునశ్చరణ చేసుకుంటూ ఆనంద డోలికల్లో మునిగి తేలింది.

తెల్లవారు జామున నాలుగున్నర. కళ్ళు మందుతున్నాయి. నిద్ర ముంచుకు వస్తున్నది.

అతి ముఖ్యమైన ఓ పాయింట్ చెప్పాడు వికాస్.

''నా పాయింట్స్ ప్రకారం నా అభిరుచి మేరకు నీ పాయింట్స్ అనుభవం నాకు నువ్వు ప్రసాదిస్తుంటే నీకు నేను నెలకు పదివేల రూపాయల చొప్పున ఇస్తాను'' అని చేతిలో చెయ్యి వేసాడు. ఆశ్చర్యంతో కళ్ళు నులుముకుంటూ ''నెలకు పదివేలు'' అన్నది ఇంకా ఆశ్చర్యం నుంచి తేరుకోలేదు.

''ఎస్, నాతో గడిపినంత కాలానికీ నెలకు పదివేలు'' మళ్ళీ ఆశ్చర్యపోయింది.

''ఎస్, రేపే ఒకటో తారీఖు గుర్తుంచుకో'' అని వెళ్ళిపోయాడు. ఈ సంగతంతా తల్లితో చెప్పింది.

''చూడు మాలికా, మోజుకూ, డబ్బుకూ పొంతనలేదు. ఇక నువ్వు ఈ టోకు రసికుణ్ణి వదలకు'' మద్దతు ఇచ్చింది తల్లి.

ఆ మర్నాటి నుంచీ ఆ ఇద్దరిపైన లేత మెదడుకు మేత, గదిలో అంటే హెడ్ క్వార్టర్స్‌లో చేతితో ఆ విజృంభణకూ, ఆ మధురానుభూతికీ, ఆ ఆనందానికీ అవధులు ఉండేవి కావు.

వేపుళ్ళు, వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్, తాండూరి చికెన్, పలావ్, బిర్యానీలు వాట్ నాట్?

ఎంటర్ ది హెడ్ క్వార్టర్స్. ''నెలకు పది వేలకూ తగిన ఆనందాన్నీ సంతృప్తినీ, అనుభవాన్నీ, నేను ఇస్తున్నానా వికాస్'' అన్నది మాలిక గోముగా చూస్తూ.

''బ్రహ్మాండంగా పాయింట్స్ ప్రకారం లెక్క వేస్తున్నాను.''

*100* పాయింట్స్ ఎక్కువగా

*20* పాయింట్స్ మూడు రోజులు

*20* ప్లస్ *30* –*50* పాయింట్స్ అయిదు రోజులు.

ఖానా, పీనా, సోనా ప్రిపరేషన్స్‌కు మూడువేలు ఖర్చు పెట్టింది మాలిక. ఇంకా ఏడువేలు మిగుల్తాయి. చాలనుకున్నది.

నెల పూర్తయింది. ఆ రోజు రాత్రి *819.50* రూ. ఇచ్చాడు వికాస్. మాలిక పంచప్రాణాల్లో మూడు ప్రాణాలు పోయాయి.

''పదివేలు ఇస్తానని *819.50* ఇచ్చారు. ఇది చాలా ఘోరమైన దురన్యాయం. దుర్మార్గం నెల రోజులు నా నుంచీ సర్వ సుఖాల్నీ అనుభవించి నా యౌవ్వనాన్ని తనివితీరా కొల్లగొట్టి ఇంత మోసం చేస్తారా వికాస్'' చిరునవ్వుతో చూస్తూ కూర్చున్నాడు.

కుమిలి కుమిలి ఏడ్చింది మాలిక.

పాత చీరె కట్టుకున్నది. జుట్టు విరబోసుకున్నది. బొట్టు చెరిపేసుకున్నది.

మూడంకెవేసి ముణగ దీసుకుని పడుకున్నది. కటికనేల, కనీసం చాపయినా లేదు దిండు లేదు. ఈ అవమానం మానభంగానికి మించింది. హత్యకు మించింది. మాలిక మనస్సు మండిపోయింది.

''మాలికా నేను అబద్ధం చెప్పలేదు. నా మాటల్ని నువ్వు అర్థం చేసుకోడంలో పొరపాటు పడ్డావు. నా అభిరుచి మేరకు నీ పాయింట్స్ అనుభవం నాకు నువ్వు ప్రసాదిస్తుంటే నేను నీకు నెలకు పదివేల రూపాయలు ఇస్తానన్నాను. దాన్నే రసికులు అనుభవకాలం అన్నారు''

మాలిక . లేచి నిల్చున్నది. ఒక్క నిమిషం. బాత్‌రూంలోకి వెళ్ళి షవర్ బాత్ కింద షాంపూతో స్నానం చేసింది. మరో అరగంటలో సర్వాలంకృత శోభిత అయి వికాస్ పక్కన కూర్చున్నది.

''అనుభవ కాలం అన్నారు అంటే?''

''లైవ్ అండ్ వర్క్''

''ఐసి అయితే డైరీ షీట్ రాశారా''

''ఓ ఎస్''

నెల రోజుల డైరీ షీట్ ఇచ్చాడు. ఈ షీట్‌ని చదివింది. కొంచం అర్థం

అయింది. మరో కాగితం కలం తీసుకుని తనూ ఓ కాలిక్యులేషన్ వేసింది.

30 రోజులుX 24 గంటలు–720 గంటలు

గడిపిన కాలం– 59 గంటలు

720 గంటలకూ 10,000 రూపాయలు

59 గంటలకూ 10,000 X59/720– 819.50

"ఫెంటాస్టిక్ చాలా అద్భుతం, కాలిక్యులేషన్ బ్రహ్మాండం. న్యాయం, ధర్మం అంటే ఇదే. కాని నేనూ మాట దక్కించుకోవాలి. మీరు మా ఇంట్లో గడిపిన గంటలు 59 కావచ్చు. కాని ఆ ఆనంద ఘడియల్ని అనుభవించిన సంయోగ, వియోగ సమయం కేవలంగా 15 గంటలే అని నా అభిప్రాయం. సరయిన సంతృప్తిని కలిగించే అనుభవకాలం అంటే అదే కదా" చిరునవ్వుతో చూసింది.

"కావచ్చు, అవునేమో" అన్నాడు వికాస్.

"నాకూ తెలుసు ఈ డబ్బు తీసుకోడానికి నేను అనర్హురాలిని. నా లెక్క ప్రకారం మీ పాయింట్స్ ప్రకారం 15 గంటలకే 10,000X15/720 280.50 అవుతుంది. మిగతా 611 రూపాయలూ తిరిగి ఇచ్చేస్తున్నాను. పాయింట్స్ ప్రకారం అనుభవ కాలపు డబ్బుకే నేను అర్హురాల్ని" అని 611 రూపాయలూ వికాస్‌కు ఇచ్చేసింది మాలిక. అత్యంత ఆనందంతో డబ్బుని జేబులో దాచుకున్నాడు.

"మీ నీతి, నిజాయితీ న్యాయం, ధర్మానికీ నీరాజనాలు అర్పిస్తున్నాను. ఇక్కడితో ఈ కాంట్రాక్టుకు నమస్కారం" అన్నది మాలిక.

వికాస్ ఇక మాలిక ఇంటికి వెళ్ళలేదు. కేవలం 208–50 రూపాయలకి ఇంత అందమైన అమ్మాయి అమరసౌఖ్యాల్ని నెలరోజులు ప్రసాదించింది అంటే తన అదృష్టం. పూర్వజన్మ సుకృతం అనుకున్నాడు వికాస్.

వికాస్ ఓ గవర్నమెంట్ ఆఫీస్‌లో సీనియర్ అసిస్టెంట్. ఈ జరిగిన కథంతా ఒకరోజు నాకూ మరో మిత్రుడికీ చెప్పాడు.

"అమ్మాయిని చాలా దారుణంగా మోసం చేసాక డబ్బు కోసం అమ్మాయి శరీరాన్ని అర్పిస్తుంది అనేది వేరే విషయం. కాని నీ పాయింట్స్, కాలిక్యులేషన్స్‌తో పదివేలని చెప్పి కేవలం 208–50 ఇవ్వడం చాలా దారుణమైన మోసం" అన్నాను నేను.

"ఓ అందమైన అమ్మాయిని నెలరోజులూ కొత్త పెళ్ళి కొడుకులా అనుభవించడం ఓ థ్రిల్. నెడిన పిల్లకు చేటు, రేటు ఏమిటి?" అని ఎదురు ప్రశ్న వేసాడు. మేం మనస్సులో బాధపడ్డాం.

మరోనెల గడిచింది. ఆ నెల ముప్పయ్ ఒకటో తారీఖున ప్రభుత్వోద్యోగులకు జీతాలు ఇచ్చే రోజు. స్టేట్ బ్యాంక్‌లో స్టాఫ్ తాలూకు జీతాల బిల్స్ క్యాష్ చేసుకుని డబ్బుని బ్యాగ్‌లో పెట్టుకుంటున్నాడు వికాస్—

ఫోన్లో ఎవరో పిలుస్తున్నారని బ్యాంకు తాలూకు మెసింజర్ వచ్చి చెప్పేడు. ఫోన్ దగ్గరకు వెళ్లి రిసీవర్ తీసుకున్నాడు వికాస్.

"హల్లో ఎవరు"

నేను మాలికను మాట్లాడుతున్నాను. బ్యాంక్‌నుంచీ ఇటే వచ్చేయండి నేను మీ కోసం న్యూ పాయింట్స్‌లో సర్వ దర్శనం ఇస్తాను వస్తారుగా చూద్దురుగాని వెంటనే వచ్చేయండి ప్లీజ్."

బ్యాంక్‌నుంచీ ఆటోలో మాలిక ఇంటికి వెళ్లేడు వికాస్. అప్పుడు మూడు గంటలయింది. అందంగా అలంకరించుకుని ఆనందంగా ఎదురు చూస్తున్నది మాలిక.

"రండి ఈ నిరీక్షణ మీకోసం కొత్త పాయింట్స్ మీకు సవివరంగా చెప్పాలి. టిఫిన్ అయాక" అని రెండు నిమిషాల్లో స్వీట్ హాట్ తెచ్చింది.

క్యాష్ బ్యాగ్ టేబుల్ మీద పెట్టి స్వీట్ తింటున్నాడు.

"పాయింట్స్‌ని గురించి చెప్తుంటే వింటూ తింటాను"

"పూర్తిగా టిఫిన్ చేశాక కాస్త ఓపిక రావాలిగా" కాఫీ టిఫిన్ అయాక గదిలోకి దారితీసింది మాలిక. ఫాలో అప్ యాక్షన్. "కొత్త పాయింట్స్ అన్నావు" 20 ప్లస్ 30తో ఆనందానుభూతిని పొందుతూ అన్నాడు.

"అధర సుధామృతం బ్లాక్ అండ్ స్మూత్ స్కిన్నీ హెవెన్ కొత్త తరహాలో— సరికొత్త మాధుర్యంలో న్యూ ఫెర్‌ఫార్‌మెన్స్‌తో రుచి చూస్తారా"

"ఓ ఎస్. రెండు పెదవుల మీద తేనె రాసుకొన్నది. శిఖరాగ్ర భాగాలకూ తేనె అద్దింది.

"ఎస్ నౌ యు కెన్ ఎంజాయ్ అండ్ డూది నీడ్‌ఫుల్" అన్నది.

మరో పావు గంటలో తలుపులు తెరవ బడ్డాయి. టేబుల్‌మీద క్యాష్ బ్యాగ్ లేదు.

"క్యాష్ బ్యాగ్ ఆఫీసు జీతాల డబ్బు పది హేనువేల ఆరువందల నలభై మూడు రూపాయలు"

కంగారు ఆయాసం, ఆందోళన, గుండెలు దడ దడ కొట్టుకుంటున్నాయి.

ప్రాధేయపూర్వకంగా చేతులు పుచ్చుకుని "మాలికా అర్థం చేసుకున్నాను మోసాన్ని మోసంతో జయించినందుకు నీకు జోహార్లు అర్పిస్తున్నాను. నన్ను క్షమించి కరుణించి కాపాడు ప్లీజ్"

ఆ మగధీరుడి కళ్ళల్లో నీళ్లు చిప్పిల్లాయి.

"వికాస్ నువ్వు నన్ను కోరుకున్నప్పుడు నేను ఓడిపోయాను. నేను నిన్ను కోరుతున్న ఈ రోజున నువ్వు ఓడిపోయావు. అనుభవకాలానికి నీ కాలిక్యులేషన్ ఆ రీతిగా ఉంటే తేనెపూసిన ఈ అధర సుధామృతం ఖరీదూ శిఖరాగ్రాల ఖరీదూ నా కాలిక్యులేషన్ ప్రకారం రూ 15643.

మీ ఆఫీసు జీతాల బిల్లు క్యాష్ నువ్వే తెస్తావనే సంగతి తెల్సుకుని పథకం వేసి నీకు ఫోన్ చేసాను.

ఓ ఆడపిల్లకు అతి తెలివిగా పాయింట్స్ వేసి అనుభవ కాలం అంటూ లెక్కలు వేస్తావా. కక్షకు కక్ష, శిక్షకు శిక్ష, అనుభవించు. అదే నీకు అనుభవకాలం. నౌ యు కెన్ గో" అన్నది మాలిక. కళ్ళు తుడ్చుకుంటూ వెళ్ళబోతున్నాడు.

"మూడు మిర్ పోలీస్ రిపోర్టు ఇస్తే ఇవ్వు. రేప్ కేసు నేను ప్రూవ్ చేస్తాను. పాపం! అందరూ జీతాల కోసం ఎదురుచూస్తూ ఉంటారు గెటౌట్" అన్నది మాలిక.

వచ్చేవారం

మరో సెంటర్ సెన్సేషన్ *

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్ కథ
నాల్గవ పేజీ
చదువుతున్నారు
ఈ పేజీ అయిపోగానే
మాగ్‌జైన్ నుంచి
పేజీలు తొలగించి
మీ సెంటర్ సెన్సేషన్
కలెక్షన్ ఫైలులో
వేసుకోండి.